# 16

# “కొంచెం కాలమైన” తరువాత

## (యోహాను 16)

*“కొంచెం కాలమైన తరువాత మీరిక నన్ను చూడరు; మరికొంచెం కాలమునకు నన్ను చూచెదరని చెప్పెను. కాబట్టి ఆయన శిష్యులలో కొందరు – కొంచెం కాలమైన తరువాత నన్ను చూడరు, మరికొంచెం కాలమునకు నన్ను చూచెదరు, నేను తండ్రియొద్దకు వెళ్ళుచున్నాననియు, ఆయన మనతో చెప్పుచున్న మాట ఏమిటని యొకనితో ఒకరు చెప్పుకొనిరి. కొంచెము కాలమని ఆయన చెప్పుచున్నదేమిటి? ఆయన చెప్పుచున్న సంగతి మనకు తెలియదని చెప్పుకొనిరి ...” (16–24 వచనాలు).*

వారు ఏమి ఎదుర్కొనవలసియుండెనో దానిని మృదువైన సంభాషణలో వారితో చెప్పుచూ యేసు తన అపొస్తలులను సిద్ధపరచుటకు కోరుకొన్నాడు, దాని సంగ్రహ సారాంశమును మనకొరకు యోహాను సువార్తలో దాఖలు చేయబడింది. (13 నుండి 16 అధ్యాయాలు చూడుము.) యేసు సిలువ అను గొప్ప దుఃఖపు రెక్కలు వారిని కమ్మినందున, యేసు వారిని ఓదార్చాడు మరియు ఆలోచించునట్లు జ్ఞాపకాలతో వారి ఆత్మను బలపరిచాడు, భవిష్యత్ ప్రణాళికలు మరియు దైవికమైన ఊరటలను కల్గించాడు. ఈ ప్రోత్సాహమును అందించుటలో (16:16–24) యేసు విశేషముగా రెండు భవిష్యత్తుల కొరకు వారిని బంధించాడు – ఒకటి వెంటనే జరుగునది మరియొకటి చాల కాలం తరువాత జరుగనై ఉన్నది.

యేసు యొక్క తాళపు చెవివంటి ఆలోచన, ఆయన ఉపయోగించిన, “కొంచెం కాలమైన తరువాత” అను వాక్యములో యిమిడియున్నది. ఈ పదమును యేసు మరియు అపొస్తలులు ఈ తొమ్మిది వచనములలో ఏడుసార్లు ఉపయోగించారు. భూమి మీద యేసు పరిచర్య ముగింపునకు వచ్చియుండెను, దీర్ఘకాలమునుండి తన పరిచర్య అంతటిలో యేసు నెరవేర్చుటకు ప్రయాసపడుతున్న గొప్ప విమోచనా పథకం త్వరలో వాస్తవం కాబోతుంది. కాలము ఎవరికొరకు ఎదురు చూడదు. కానీ ప్రతివాడు తనకు ఉన్న తక్కువ సమయమును సార్థకముగా ఉపయోగించగలగాలి. దేవుని ఉద్దేశము నెరవేర్చుటకు యోహానుకు ఆరు నెలలనుండి ఒక సంవత్సర కాలము ఉండెను, మరియు యేసు ఏమి చేయుటకు ప్రారంభించెనో దానిని నెరవేర్చుటకు ఆయనకు రమారమి 3½ సంవత్సర కాలం ఉండెను. స్పష్టముగా ఈ గురువారపు సాయంత్రము, మనుష్య కుమారుడు సమయము అయిపోవుట ఎరిగియున్నాడు. మరియు ఆయన పని ఎలా చివరివరకు చేరిందో ఎరిగియున్నాడు. సమీపించుచున్న అంతమునకు అపొస్తలులు సిద్ధపడియుండాలని ఆయన కోరాడు.

16:16–62లో “కొంచెము కాలమైన తరువాత” అను వాక్య భాగమును యేసు ఏమని భావించాడు? యేసు మానవులందరికి ఏమి అనుగ్రహిస్తున్నాడో దానిని సూచిస్తున్నదని మనము చూస్తాము.

### నెరవేరిన రక్షణ

*ఆయన యిలా అన్నాడు, “కొంచెం కాలమైన తరువాత, మీకు రక్షణ నెరవేర్చబడును.”*

"కొంచెం కాలమైన తరువాత," యేసు యిలా చెప్పాడు, "మీరిక నన్ను చూడరు" (16:16ఎ). ఆయన భూమిమీదనుండి వెడలుట – ఆయనను వెంబడించువారిని ఆయన యొక్క భౌతిక ఉనికి విడిచి పెట్టుట – ఆయన యొక్క విమోచన కార్యము పూర్తి చేశాడని తెలియజేశాడు. ఆయన పని దాదాపుగా ముగించబడెనని ఆయన మాటలు సూచిస్తాయి. మరియు క్రైస్తవ యుగమునకు దేవుని గొప్ప పథకము కదిలింపబడెను.

ఆయన సంక్షిప్త వాక్యభాగము "కొంచెం కాలమైన తరువాత" అను వాక్య భాగము సూచించినట్లు గొప్ప సంఘటనలు దాదాపు వెంటనే సంభవింపవలసి యుండెను. దాదాపు ఒక గంట సేపులో బంధించు అల్లరిమూక ఆయనను పట్టుకొని శిక్షించి, ఆయనను సిలువవేయుటకు సమీపించుచుండెను. ఆయన మరణం తరువాత, యేసు మూడు రోజులు సమాధిలో ఉండెను. కాని అప్పుడు మృతులలోనుండి లేచి మరియు 40 రోజులు సజీవుడుగా కనపరచుకుంటాడు. తరువాత తండ్రియొద్దకు వెళ్ళతాడు. ఈ సంఘటనల నిజమైన భావమును భూమిమీద ఎవరును తెలుసుకోలేకపోయిరి. యేసు మనకు రక్షణను అందించే పనిని పూర్తి చేయవలసియుండెను. అటు తరువాత పరమునకు వెళ్ళి తండ్రి కుడిపార్శ్వమున ఆసీనుడై, సంఘమునకు శిరస్సుగా పరిపాలన చేయవలసియుండెను.

క్రూరమైన శ్రమ మరియు బలివలన సంఘము కొనబడి, లోకమునకు రక్షింపబడు అవకాశమును అనుగ్రహించెను. దానిని దేవదూతలు ఆశ్చర్యముతో చూచుటకు నిలిసియుండెను, దానిని లోకము ఎరుగకుండెను. అందించిన ఈ నిత్య జీవమును ఎవరు గట్టిగా పట్టుకొనరో వారు పరలోకపు అత్యున్నత బహుమానమునకు దూరముగా వెళ్ళిపోయారు. "కొంచెం కాలం" గడిచిపోయెను మరియు ఇదిగో "రక్షణ దినము." మనము దాని విలువను నిర్లక్ష్యము చేయకుండ నిశ్చయించుకొందము.

## ఎడతెగని సహవాసం

*ఆయన ఇలా చెప్పుచున్నాడు, "కొంచెము కాలమైన తరువాత, మీరు ఎడతెగని సహవాసమును కల్గియుంటారు."* "మరి కొంచెం కాలమునకు నన్ను చూచెదరు" (16:16బి). ఎవరు తన సువార్తను ప్రపంచానికి మోసుకెళతారో ఆయన వారికి సహవాసపు వాగ్దానము చేశాడని యేసు మాటలు తప్పక తెలియజేస్తాయి (మత్తయి 28:20). ఆయన ఆరోహణము తర్వాత అపొస్తలులు ఆయన ఎదుట ఉంటారు. భౌతికరూపముగా కాకుండ ఆత్మీయముగా ఆయన వారితో ఉంటాడని తెలుసుకుంటారు. పరిశుద్ధాత్మ పంపబడతాడు అలా యేసు ఆత్మీయ భావంలో వారితో నివసించగలడు. పరిశుద్ధాత్మ వారిని సర్వసత్యములోనికి నడిపించాలి, బోధలో, రచనలో, మరియు సేవించుటలో వారిని నడిపిస్తాడు. ఆయన నడిపింపు ద్వారా వారు యేసు చిత్తములో, అంగీకారములో, ఉనికిలో కొనసాగుతారని తెలుసుకొంటారు.

పరిశుద్ధాత్మ నాయకత్వము క్రింద నివసించువారు మాత్రమే యేసు యొక్క ఆత్మీయ ఉనికిని తెలుసుకోగలరు. ప్రభువు సంఘమును, యేసును మహిమపరచుటకు పరిశుద్ధాత్మ మనలో నిలిసియుంటాడు. యేసు ఉనికిని తెలుసుకోలేని వ్యక్తి పొందగల గొప్ప సహవాసమును కోల్పోయాడు.

## నిత్య ఆనందం

*ఆయన యిలా చెప్పుచున్నాడు, "కొంచెం కాలమైన తరువాత, మీరు నిత్య ఆనందమును పొందుతారు."* యేసు యిలా ప్రకటించాడు,

> మీరు ఏడ్చి ప్రలాపింతురు గాని లోకము సంతోషించును, మీరు దుఃఖింతురుగాని మీ దుఃఖము సంతోషమగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. స్త్రీ ప్రసవించునప్పుడు ఆమె గడియ వచ్చెను గనుక ఆమె వేదనపడును; అయితే శిశువు పుట్టగానే లోకమందు నరుడొకడు పుట్టెనను సంతోషముచేత ఆమె ఆ వేదన మరి జ్ఞాపకము చేసికొనదు. అటువలె మీరును ఇప్పుడు దుఃఖపడుచున్నారు గాని మిమ్మును మరల చూచెదను, అప్పుడు మీ హృదయము సంతోషించును. మీ సంతోషమును ఎవడును మీ యొద్దనుండి తీసివేయడు (16:20–22).

కొద్ది దినముల తరువాత, అపొస్తలులు ఏడ్చి మరియు ప్రలాపిస్తారు, అప్పుడు యేసు బోధలు లోకమునుండి తుడిచివేయబడునని లోకము యొక్క ఇంపైన ఆలోచన. ఏమైనప్పటికీ, కాలము గడిచినకొలది, వారి ఏడ్పునకు కారణమైనది సంతోషమునకు నిజమైన కారణమని వారు తెలుసుకుంటారు. యేసు మరణము లోకమునకు తాత్కాలిక ఆనందమును కలుగజేయును, అపొస్తలులకు శాశ్వతమైన ఆనందపు సమయముగా మార్చబడును. ఈ దృగ్విషయములను యేసు ఒక స్త్రీ శిశువును కనుటతో పోల్చాడు. తీవ్రమైన స్త్రీ ప్రసవపు నొప్పులు తర్వాత సంతోషమునకు కారణము అవుతాయి. ఆమె నూతన బిడ్డను చేతిలో పెట్టుకొనుట మరియు ఆమె తల్లిగా జీవితములో ప్రవేశించుటవలన ఆమె నొప్పులు ఆనందముగా మార్చబడతాయి. బిడ్డ ఎడతెగకుండ తల్లితో ఉండుట కావలసినంత సంతోషమునకు దారి తీయును.

క్రైస్తవ్యము సంపూర్ణముగా స్థాపించబడిన తరువాత, అపొస్తలులు (క్రైస్తవులవలె) వారి రక్షణలో ఎడతెగని మరియు నిత్యమైన ఆనందమును, యేసుతో ఎడతెగని సహవాసమును, మరియు శాశ్వత నిరీక్షణను అనుభవించారు. సిలువ పునరుత్థానము మరియు ఆరోహణము వారు మరి స్పష్టముగా చూడగలిగిరి. క్షమాపణ, యేసుతో ఎడతెగని సహవాసము, పరిశుద్ధాత్మ రాక వారి హృదయములలో, పరలోకము సంతోషమును పోయుటకు సహితము కలిసి జతకూడినవి.

సంతోషము అనునది గొప్పదైన వాస్తవముల ఉనికికి పర్యవసానము. మనము సంతోషమును చేరలేము; మనము ఎప్పుడైతే యేసును చేరుకుంటామో ఆయన మన హృదయములలో ప్రవేశిస్తాడు. ఆయన మేల్కొలుపులో సంతోషమును తెస్తున్నాడు. యేసు అందించే శాశ్వత సంతోషము ఏ భూసంబంధమైన సంతోషముతో పోల్చబడదు. అది దేవుడు క్షమించుటవలన మరియు యేసు ఉండుటవలనను మరియు ఆ సంతోషము శాశ్వతమైన శీలమును కల్గియుంటుంది.

## ముగింపు

"కొంచెం కాలమైన తరువాత" అను వాక్యభాగమును ఈ సందర్భముగా యేసు మూడు సార్లు ఉపయోగించాడు, పరిశుద్ధాత్మ వాగ్దానము నెరవేర్చబడెను గనుక అది ఇప్పుడు ముందు చూపును కోల్పోయింది; ఏమి జరిగినదో దానివైపు మన మనస్సులను త్రిప్పుచు, యేసు ఏమి

ముందుగా సూచించాడో దానివైపు చూడగలము – ఆయన మరణము, క్రైస్తవ యుగము వచ్చుట, మరియు సంతోషము నెరవేర్చబడుట అను ఈ సంఘటనలు ఆయనయందు విశ్వాసముంచువారికి దయచేయబడుతాయి. "ఏమి జరుగును?" అని మనము ఎన్నటికి అడుగము. దానికి బదులుగా, జరిగినదానికి మనము ఉల్లసిస్తాము మరియు నూతనమైన క్రీస్తు మనకొరకు తెచ్చిన నూతనమైన జీవమార్గములో నడుస్తాము.

---

*"వారతని మాటకు సమ్మతించి, అపొస్తలులను పిలిపించి కొట్టించి – యేసు నామమునుబట్టి బోధింపకూడదని ఆజ్ఞాపించి వారిని విడుదల చేసిరి. ఆ నామము కొరకు అవమానము పొందుటకు పాత్రులని యెంచబడినందున వారు సంతోషించుచు మహా సభయెదుటనుండి వెళ్ళిపోయి ప్రతిదినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు, యేసే క్రీస్తని ప్రకటించుచుండిరి" (అపొస్తలుల కార్యములు 5:40–42).*